# వస్తు సేవల పన్ను

1. శాసనపూర్వక అనుమతి లేనిదే పన్ను విధించకూడదు. దీనికి సంబంధించిన రాజ్యాంగ అధికరణం ఏది?

1) 263 2) 262

3) 265 4) 266

2. 'అధికరణ 246 ఎ'కి లోబడి అవశిష్ట జాబితాలోని అంశాలపై శాసనాలు చేసే అధికారం పార్లమెంట్‌కు ఉంటుంది. దీనికి సంబంధించిన అధికరణం?

1) 246(1) 2) 248(1)

3) 245(1) 4) 249(1)

3. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా అధికరణ 246 ఎ లో పేర్కొన్న వస్తు సేవల పన్ను లేదా రాష్ట్ర జాబితాలోని ఏదైనా నిర్దిష్ట అంశంపై శాసనం చేసే అధికారాన్ని పార్లమెంట్‌కి కలగజేస్తూ రాజ్యసభ తీర్మానం చేయొచ్చు. దీనికి సంబంధించిన రాజ్యాంగ అధికరణం ఏది?

1) 246 (1) 2) 248(1)

3) 245 (1) 4) 249 (1)

4. అత్యవసర పరిస్థితి అమల్లో ఉన్న కాలంలో ఏ అధికరణం ప్రకారం అధికరణం 246లో పేర్కొన్న వస్తు సేవల పన్ను లేదా రాష్ట్ర జాబితా అంశంపై పార్లమెంట్ శాసనాలు చేయొచ్చు?

1) 250 (1) 2) 249(1)

3) 268(1) 4) 269(1)

5. కేంద్ర – రాష్ట్ర శాసన సంబంధాలను తెలిపే అధికరణలు?

1) XIవ భాగంలో 245 నుంచి 255 వరకు ఉన్న అధికరణలు

2) XIవ భాగంలో 256 నుంచి 263 వరకు ఉన్న అధికరణలు

3) XIIవ భాగంలో 264 నుంచి 300 A వరకు ఉన్న అధికరణలు

4) ఏదీకాదు

6. కేంద్ర – రాష్ట్రాల మధ్య పరిపాలనా సంబంధాలను తెలిపే అధికరణలు?

1) XIవ భాగంలో 245 నుంచి 255 వరకు ఉన్న అధికరణలు

2) XIవ భాగంలో 256 నుంచి 263 వరకు ఉన్న అధికరణలు

3) XIIవ భాగలో 264 నుంచి 300 ఎ వరకు ఉన్న అధికరణలు

4) ఏదీకాదు

7. కేంద్ర – రాష్ట్రాల మధ్య ఆర్థిక సంబంధాలను తెలిపే అధికరణలు?

1) XIవ భాగంలో 245 నుంచి 255 వరకు ఉన్న అధికరణలు

2) XIవ భాగంలో 256 నుంచి 263 వరకు ఉన్న అధికరణలు

3) XIIవ భాగంలో 264 నుంచి 300 ఎ వరకు ఉన్న అధికరణలు

4) ఏదీకాదు

www.eenadupratibha.net



R-10-7-17

**8.** కింది అంశాలను జతపరచండి.

| రాజ్యాంగ అధికరణ | వివరణ |
|---|---|
| A) 268 | I) కేంద్రం విధిస్తే, రాష్ట్రాలు వసూలు చేసుకుని, వినియోగించుకునే డ్యూటీలు |
| B) 269 | II) కేంద్ర ప్రభుత్వం విధించి, వసూలు చేసి, రాష్ట్ర ప్రభుత్వాలకు అందించే పన్నులు |
| C) 270 | III) కేంద్రం విధించి, వసూలు చేయగా, కేంద్రం – రాష్ట్రాలు పంచుకునే పన్నులు, డ్యూటీలు |
| D) 271 | IV) కొన్ని రకాల సుంకాలు, పన్నులపై సర్‌ఛార్జి |

1) A-I, B-II, C-III, D-IV
2) A-I, B-II, C-IV, D-III
3) A-II, B-I, C-IV, D-III
4) A-IV, B-II, C-III, D-I

**9.** ఇటీవల జీఎస్టీకి సంబంధించిన బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టినప్పుడు అది ద్రవ్యబిల్లా లేదా ఆర్థిక బిల్లా అనే అంశం చర్చకు వచ్చింది. ప్రభుత్వానికి రాజ్యసభలో మెజారిటీ లేకపోవడంతో ఆ అడ్డంకిని దాటేందుకు ద్రవ్యబిల్లు మార్గాన్ని దుర్వినియోగం చేస్తోందని విమర్శలు వచ్చాయి. అసలు ద్రవ్య బిల్లుకి సంబంధించిన రాజ్యాంగ అధికరణ ఏది?

1) 107
2) 110
3) 117
4) 368

**10.** కింది అంశాలను జతపరచండి.

| | |
|---|---|
| A) సాధారణ బిల్లులు | I) ప్రకరణ 368 |
| B) ఆర్థిక బిల్లులు | II) ప్రకరణ 117 |
| C) రాజ్యాంగ సవరణ బిల్లులు | III) ప్రకరణ 107 |

1) A-III, B-II, C-I
2) A-III, B-I, C-II
3) A-II, B-I, C-III
4) A-II, B-III, C-I

**11.** కిందివాటిలో సరైన వ్యాఖ్యలను గుర్తించండి.

ఎ) పన్ను విధింపు, రద్దు చేయడం, తగ్గించడం, మార్పు చేయడం, క్రమబద్ధీకరించడం లాంటి అంశాలు ద్రవ్య బిల్లు పరిధిలోకి వస్తాయి (Money bill).

బి) ప్రభుత్వ ఆదాయ, వ్యయాలకు సంబంధించిన ప్రస్తావన ఉన్న బిల్లులను ఆర్థిక బిల్లులు అంటారు (Finance bills).

సి) ద్రవ్య బిల్లులన్నీ ఆర్థిక బిల్లులే. ఆర్థిక బిల్లులన్నీ ద్రవ్య బిల్లులు కావు.

డి) ఆర్థిక బిల్లులన్నీ ద్రవ్య బిల్లులే. ద్రవ్య బిల్లులన్నీ ఆర్థిక బిల్లులు కావు.

1) ఎ, బి, సి మాత్రమే
2) ఎ, బి, డి మాత్రమే
3) ఎ, బి మాత్రమే
4) ఎ, సి మాత్రమే

**12.** ఒక బిల్లు ద్రవ్య బిల్లు అవునా, కాదా అనే విషయంలో అంతిమ నిర్ణయం ఎవరిది?

1) ప్రధానమంత్రి
2) రాష్ట్రపతి
3) కేంద్ర ఆర్థికమంత్రి
4) లోక్‌సభ స్పీకర్

**13.** ద్రవ్యబిల్లును ముందుగా ఏ సభలో ప్రవేశపెట్టాలి?

1) లోక్‌సభ
2) రాజ్యసభ
3) లోక్‌సభ లేదా రాజ్యసభ
4) ఏదీకాదు

**14.** ద్రవ్య బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టడానికి ఎవరి సిఫారసు అవసరం?

1) ప్రధానమంత్రి
2) లోక్‌సభ సెక్రటరీ జనరల్
3) రాష్ట్రపతి
4) జీఎస్టీ మండలి

**15.** ద్రవ్య బిల్లు విషయంలో రాజ్యసభకు ఉన్న అధికారాల్లో సరికానిది ఏది?

1) బిల్లును రాజ్యసభ ఆమోదించవచ్చు

2) బిల్లుపై రాజ్యసభ చర్చ జరపొచ్చు

3) బిల్లుపై రాజ్యసభ సిఫారసులు చేయొచ్చు

4) బిల్లును తిరస్కరించవచ్చు లేదా సవరించవచ్చు

**16.** సరైన వ్యాఖ్యలను గుర్తించండి.

ఎ) ద్రవ్య బిల్లు విషయంలో లోక్‌సభదే అంతిమ అధికారం.

బి) లోక్‌సభ ఆమోదించిన ద్రవ్య బిల్లుపై రాజ్యసభ 14 రోజుల్లోపు తన నిర్ణయాన్ని తెలియజేయాలి. లేదంటే ఆ బిల్లు ఆమోదం పొందినట్లే పరిగణిస్తారు.

సి) ఆర్థిక బిల్లును రాజ్యసభ ఆమోదించవచ్చు లేదా తిరస్కరించవచ్చు.

1) ఎ, బి మాత్రమే 2) ఎ, సి మాత్రమే

3) బి, సి మాత్రమే 4) ఎ, బి, సి

**17.** జీఎస్టీ చట్టంలో ప్రస్తావించిన 254వ అధికరణ...

1) పార్లమెంట్ చేసిన చట్టాలకు, రాష్ట్ర ప్రభుత్వం చేసిన చట్టాలకు మధ్య వైరుధ్యం ఉన్న సందర్భాలను వివరిస్తుంది.

2) అవశిష్ట అంశాలపై పార్లమెంట్‌కి ఉన్న అధికారాన్ని తెలియజేస్తుంది.

3) పార్లమెంట్, రాష్ట్ర శాసనసభలో చేసే చట్టాల్లోని అంశాల విషయాలను తెలియజేస్తుంది.

4) పార్లమెంట్, రాష్ట్ర శాసనసభల శాసన అధికార పరిధి గురించి పేర్కొంటుంది.

**18.** భారత రాజ్యాంగ సవరణ పద్ధతి గురించి ఏ అధికరణంలో ఉంది?

1) 368 2) 365 3) 366 4) 367

**19.** కింది అంశాలను జతపరచండి.

| **అధికరణ** | **వివరణ** |
|---|---|
| A) 246 (1) | I) ఉమ్మడి జాబితాలోని అంశాలపై పార్లమెంట్, రాష్ట్ర శాసనసభలు చట్టాలు చేయొచ్చు. |
| B) 246 (2) | II) రాష్ట్ర జాబితాలోని అంశాలపై శాసనాలు చేసే అధికారం ఆయా రాష్ట్ర శాసనసభలకు మాత్రమే ఉంటుంది. |
| C) 246 (3) | III) కేంద్ర జాబితాలోని అంశాలపై శాసనాలు చేసే అధికారం పార్లమెంట్‌కి మాత్రమే ఉంటుంది. |
| D) 246 ఎ (1) | IV) జీఎస్టీకి సంబంధించి చట్టాలు చేసే అధికారం కేంద్రం – రాష్ట్రాలు రెండింటికీ ఉంటుంది. |

1) A-III, B-I, C-II, D-IV 2) A-III, B-I, C-IV, D-II

3) A-III, B-II, C-I, D-IV 4) A-III, B-IV, C-II, D-I

**20.** జమ్మూ, కశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక హోదాను కల్పిస్తున్న అధికరణ ఏది?

1) 370 2) 372 3) 371 4) 379

**21.** జమ్మూ, కశ్మీర్ రాజ్యాంగం ఎప్పుడు అమల్లోకి వచ్చింది?

1) 1957, జనవరి 26 2) 1957, నవంబరు 26

3) 1950, జనవరి 26 4) 1957, డిసెంబరు 26

**22.** జమ్మూ – కశ్మీర్‌కు సంబంధించి సరైన వ్యాఖ్యలను గుర్తించండి.

ఎ) ఈ రాష్ట్రంలో పార్లమెంట్ చేసిన శాసనాలను అమలు చేయాలంటే ముందుగా ఆ రాష్ట్ర శాసనసభ అనుమతి అవసరం. రాష్ట్రపతి ప్రత్యేక ఆదేశాన్ని జారీచేయాలి.

బి) ప్రకరణ 248 ప్రకారం అవశిష్ట అధికారాలపై చట్టాలు చేసే అధికారం జమ్మూ కశ్మీర్ రాష్ట్రానికి ఉంటుంది.

సి) భారత రాజ్యాంగంలోని రాష్ట్ర జాబితా జమ్మూ కశ్మీర్‌కి వర్తించదు.

డి) జీఎస్టీ జమ్మూ కశ్మీర్‌కి వర్తించాలంటే తన సొంత రాజ్యాంగాన్ని సవరించుకోవాలి.

1) ఎ, బి మాత్రమే 2) బి, సి మాత్రమే 3) ఎ, బి, సి మాత్రమే 4) ఎ, బి, సి, డి

**23.** జీఎస్టీ జమ్మూ కశ్మీర్‌కి వర్తించాలంటే....

ఎ) ముందుగా CGST (Central GST), IGST (Integrated GST) చట్టాలు ఆ రాష్ట్రానికి వర్తించేలా రాష్ట్ర శాసనసభ చట్టం చేయాలి.

బి) అదే విధంగా ప్రతి రాష్ట్రం ఆమోదించినట్లే SGST (State GST)కి ఆ రాష్ట్ర శాసనసభ ఆమోదం తెలపాలి.

సి) కేంద్ర ప్రభుత్వం CGST, IGST జమ్మూ కశ్మీర్‌కి వర్తించేలా ఆ చట్టాలకు సవరణ తేవాలి

1) ఎ, బి మాత్రమే 2) బి మాత్రమే

3) ఎ, బి, సి 4) ఎ, సి మాత్రమే

**24.** జీఎస్టీ రాకతో రద్దయ్యే కేంద్ర ప్రభుత్వ పన్నులు?

1) కేంద్ర ఎక్సైజ్ సుంకం

2) సేవాపన్ను

3) వస్తుసేవలపై కేంద్ర సర్‌ఛార్జీలు, సెస్సులు

4) పైవన్నీ

**25.** వస్తు, సేవల పన్నుకి సంబంధించి నాలుగు అనుబంధ బిల్లులకు (CGST, IGST, UTGST, SGST) రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఏ రోజున ఆమోదం తెలిపారు?

1) 2017, ఏప్రిల్ 13 2) 2017, ఏప్రిల్ 10

3) 2017, ఏప్రిల్ 11 4) 2017, ఏప్రిల్ 12

**26.** CGST గరిష్ఠంగా ఎంత పన్ను విధించడానికి అవకాశం కల్పిస్తోంది?

1) 20% 2) 30% 3) 40% 4) 25%

**27.** IGST గరిష్ఠంగా ఎంత పన్ను విధించడానికి అవకాశం కల్పిస్తోంది?

1) 20% 2) 30% 3) 40% 4) 25%

**28.** అత్యవసర పరిస్థితుల్లో ఎంత శాతం వరకు పన్ను విధించడానికి CGST అవకాశం కల్పిస్తోంది?

1) 20% 2) 30% 3) 40% 4) 25%

**29.** జీఎస్టీ వల్ల రద్దయ్యే రాష్ట్ర ప్రభుత్వాల పన్నులు?

1) విలువ ఆధారిత పన్ను, కేంద్ర అమ్మకం పన్ను

2) వికాస సుంకం, ప్రవేశ సుంకం, కొనుగోలు సుంకం

3) వినోదం, ఉల్లాసపు పన్ను (స్థానిక సంస్థలు విధించేది మినహా)

4) పైవన్నీ

**30.** భారత రాజ్యాంగంలో పేర్కొన్న సవరణ పద్ధతులు?

1) సాధారణ మెజారిటీ (Simple majority)

2) ప్రత్యేక మెజారిటీ (Special majority)

3) ప్రత్యేక మెజారిటీ, రాష్ట్ర శాసనసభల ఆమోదం (ద్విపక్ష మెజార్టీ పద్ధతి)

4) పైవన్నీ

**31.** పార్లమెంట్ ఉభయసభలు ప్రత్యేక మెజారిటీతో ఆమోదించడంతో పాటు, భారతదేశంలోని సగం కంటే ఎక్కువ రాష్ట్రాల శాసనసభల ఆమోదం ద్వారా భారత రాజ్యాంగంలో సవరించే అంశాలు?

ఎ) ఏడో షెడ్యూల్‌లోని జాబితాలు

బి) సమాఖ్యకు సంబంధించిన అంశాలు

సి) రాష్ట్రపతి ఎన్నిక విధానం (ప్రకరణలు 54, 55)

డి) కేంద్ర – రాష్ట్ర శాసన నిర్మాణాధికారాలు

ఇ) కొత్త రాష్ట్రాలను ఏర్పాటు చేయడం

ఎఫ్) ప్రాథమిక హక్కులు

1) ఎ, బి, సి, డి, ఇ  2) ఎ, బి, సి, డి  3) బి, సి, డి, ఇ, ఎఫ్  4) ఇ, ఎఫ్

**జవాబులు**

1-3; 2-2; 3-4; 4-1; 5-1; 6-2; 7-3; 8-1; 9-2; 10-1; 11-1; 12-4; 13-1; 14-3; 15-4; 16-4; 17-1; 18-1; 19-1; 20-1; 21-1; 22-4; 23-3; 24-4; 25-1; 26-1; 27-3; 28-3; 29-4; 30-4; 31-2.

**రచయిత: షేక్ పీర్ సాహెబ్**